సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 8





# రాష్ట్రస్థాయిలో జీజీహెచ్‌కి గుర్తింపు వచ్చేలా అభివృద్ధి

- ప్రతి నెల ఎమ్మెల్యేలతో కలిసి మెడికల్, హాస్పటల్ పరిశీలన చేసేందుకు ప్రణాళిక
- విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం
- ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ హాజరు
- పూర్వ విద్యార్థులు మెడికల్ కాలేజీకి బహూకరించిన బస్సును ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్
- డాక్టర్ వై.రాజారావును సన్మానించిన ఎంపీ, ఎమ్మెల్యేలు






**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** విజయవాడ జనరల్ ఆసుపత్రి కి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావులతో కలిసి అభివృద్ధి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ లో శుక్రవారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్, ఎపి డి.ఎమ్.ఈ డాక్టర్ జి.రఘునందం అతిథులుగా పాల్గొన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులైన డాక్టర్ యలమంచిలి హైమవతి, డాక్టర్ రాజారావు బహుకరించిన బస్సును ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అనంతరం బస్సును పరిశీలించారు. అంతకంటే ముందు బస్సు కీను కాలేజీ అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ అందజేశారు. మిగతా 2లో...

# యూపీఎస్సీ పరీక్షలో...

## తొలిసారి ముఖ గుర్తింపు విధానం

- సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోండి
- దివ్యాంగ అభ్యర్థులకు చక్రాల కుర్చీలు ఏర్పాటు చేయండి
- అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్ఓ) లో ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న పరీక్షలో యుపిఎస్సి తొలిసారిగా ముఖ గుర్తింపు (ఫేస్ అథెంటికేషన్) విధానాన్ని అమలు చేస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. ఆదివారం జరగనున్న సహాయక ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్/అకౌంట్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణపై సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ తో కలసి స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పరీక్ష కేంద్రాల సూపర్వైజర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... 30వ తేదీన ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు నగరంలోని 15 కేంద్రాలలో ఈపీఎఫ్ఓ పరీక్ష జరుగుతుందని చెప్పారు.

2లో

వివరాలు 2లో

రానున్న తుఫాను నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రానున్న దిత్వా తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనారాయణలతో కలిసి తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యల పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దిత్వా తుఫాను నేపథ్యంలో జిల్లాకు తీవ్రమైన హెచ్చరిక వచ్చిందన్నారు. దిత్వా తుఫానుకు మోంతా తుఫానుకు కొంత తేడా ఉందన్నారు. మోంత తుఫాను గంటకు 90 నుండి 100 కిలోమీటర్ల వరకు వేగంతో గాలులు వీచాయన్నారు. అయితే ద్విత్వా తుఫాను వలన అటువంటి గాలులు ఉండవని అధికంగా వర్షపాతం నమోదవుతుందన్నారు. గల తుఫాను మాదిరిగానే అన్ని జాగ్రత్తలు ముందస్తుగా తీసుకోవాలన్నారు. ఈ వర్షంతో ఇళ్ళ చుట్టూ గాని, పంట పొలాల లో గాని నీరు నిలవడం జరుగుతుందన్నారు. దాన్ని ఒక సవాలుగా తీసుకొని వర్షపు నీటిని వెంటనే బయటకు తొలగించేందుకు ముందస్తుగా పాట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను, దెబ్బతిన్న ఇళ్లలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. చెట్లు పడిపోయి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మిగతా 2లో...



భక్తులకు సౌకర్యంగా...

# వెయింటింగ్ హాల్స్ నిర్మిస్తాం

- కనకదుర్గమ్మ ఆలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ క్షేత్ర స్థాయి పరిశీలన
- రాబోయే పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పై సమీక్షా సమావేశం
- ఆలయ ఈవో, ఆలయ ఛైర్మన్, ఇంజనీరింగ్ అధికారులతో పలు అంశాలపై చర్చ

(మొదటిపేజీ తరువాయి)



## యూపీఎస్సీ పరీక్షలో తొలిసారి ముఖ గుర్తింపు విధానం

నగరంలో మొత్తం 5860 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవనున్నారని తెలియజేశారు. ముఖ గుర్తింపు (ఫేస్ అథెంటికేషన్) విధానం మొదటిసారిగా అమలు చేస్తున్నందున సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగ అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, చక్రాల కుర్చీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, పోలీసు భద్రత కల్పించాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 1300 కేంద్రాలలో జరిగే ఈ పరీక్షకు 5.4 లక్షల మంది హాజరవనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో యుపిఎస్సి ఇన్స్పెక్టింగ్ అధికారి అరుణ్ ఖురానా, డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కే. చైతన్య, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, పోలీస్, విద్యుత్, పోస్టల్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో జీజీహెచ్‌కి గుర్తింపు వచ్చేలా అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా వైద్య రంగంలోనే ఎంతో మంది వైద్య సేవలు అందిస్తూ, పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న డాక్టర్ వై.రాజారావును ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. కాలేజీకి బస్సు బహుకరించిన డాక్టర్ యలమంచిలి హైమవతి, డాక్టర్ రాజారావులకు ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి నెల ఎమ్మెల్యేలు బొండా ఉమా, గద్దె రామ్మోహన్ లతో కలిసి పరిశీలన చేయాలని ప్రణాళిక చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజు మూడు నుంచి 4 వేల మంది ఓపి వున్న విజయవాడ జీజీహెచ్ కి రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఆ గుర్తింపు తీసుకువచ్చేందుకు వైద్య రంగంలో అనుభవం వున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సలహాలు, సూచనలతో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు లతో కలిసి గుంటూరు ప్రభుత్వాసుపత్రిని మించేలా విజయవాడ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక విజయవాడ జీజీహెచ్ లోని రేడియాలజీ విభాగంలో క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన 'లినాక్ పరికరం తెప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వైద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని విజయవాడ జీజీహెచ్ లో అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరంపై కలెక్టర్ కార్యాలయంలో జీజీహెచ్ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న సత్యకుమార్ కుమార్ యాదవ్‌తో చర్చించినట్లు తెలిపారు. విజయవాడ జీజీహెచ్‌లో లినాక్ పరికరం అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా వుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించినట్లు తెలిపారు. క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపినట్లు వివరించారు. అదే విధంగా మెడికల్ కాలేజీలోని పి.జి హాస్టల్



బిల్డింగ్స్, నర్సింగ్ కాలేజ్ హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి అవసరమైన రూ.80 కోట్ల నిధుల కోసం కృషి చేస్తున్నట్లు, త్వరలోనే ఆ బిల్డింగ్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చదివిన కాలేజీ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వటం ఎంతో గొప్ప విషయమన్నారు. భారత దేశంలో తోటి వారికి సాయం చేయటమనేది సంస్కృతి సంప్రదాయాల్లో ఒక భాగంగా వుందన్నారు. విజయవాడ జీజీహెచ్ హాస్పటల్ కి మంచి గుర్తింపు తీసుకువచ్చేందుకు, ప్రజల్లో మరింతగా విశ్వాసం కలిగించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీజీహెచ్ అభివృద్ధి అంశాలు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జీజీహెచ్ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. ఈ హాస్పటల్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంతగా సహకారం అందిస్తుందన్నారు. హాస్పటల్ ఎంత అభివృద్ధి చెందితే విద్యార్థులకు నాలెడ్జ్ పై అంత అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కాలేజ్ అల్యూమిని ప్రెసిడెంట్ డాక్టర్.ఎస్.శ్రీనివాసరావు, సెక్రటరీ డాక్టర్ అమ్మన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వై.వి.వర ప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ పి.నవీన్ చంద్ర రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యంగా వుండేందుకు వెయిటింగ్ హాల్స్ నిర్మిస్తాం



**విజయవాడ పశ్చిమ/ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు, యాత్రికులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం జరిగేలా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యం కోసం వెయిటింగ్ హాల్స్ నిర్మించేందుకు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం ఆలయ ఈవో శీనా నాయక్, ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ), పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. అలాగే రాబోయే పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించన్ను భవానీ దీక్షల విరమణ ఏర్పాట్ల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయం ప్రదేశంలో వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ ప్రదేశాలు ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందనే అంశంపై అధికారులతో ఆలయ ప్రాంగణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సమయంలో భక్తులు ప్రతి రోజు లక్షన్నర మందికి పైగా వచ్చారని, ప్రత్యేక పర్వదినాల్లో రెండు లక్షల మందికి పైగా భక్తులు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారని తెలిపారు. పుష్కరాల సమయంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వారికి సదుపాయాలు కల్పించేందుకు వెయిటింగ్ హాల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ వెయిటింగ్ హాల్స్ అందుబాటులోకి వస్తే వృద్ధులకు,మహిళలకు ఎంతో సౌకర్యంగా వుంటుందన్నారు. ఇందుకు కోసం ఇప్పటి కే పలు దఫాలు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించామని, ఆ వివరాలు, ప్రణాళికలు సీఎం



చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. భక్తుల కోసం ఆలయంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధికి మంత్రి ఆనం, ఎమ్మెల్యే సుజనాలతో కలిసి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, పి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, ఆలయ అధికారులు, ఆలయ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రానున్న తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

గతంలో మాదిరిగా జెసిబిలను, విద్యుత్ రంపాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో పరిస్థితులలో నైనా ఎక్కడా కూడా ధాన్యం తడిసిపోయి రైతులు నష్టపోకూడదని స్పష్టం చేశారు.ఏ జిల్లాలో లేనంతగా మన జిల్లాలో టార్పాలిన్ పట్టలను సేకరించామన్నారు. పక్వానికి రాకుండానే ఏ రైతు వరి పంట కోతలు కోయకుండా చూడాలన్నారు. వరి పంట కోసి ఉంటే ఆ ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలన్నారు. అలా వీలుకాని పక్షంలో వర్షానికి ధాన్యం తడవకుండా రైతులకు వెంటనే టార్పాలిన్ పట్టలు పంపిణీ చేయాలన్నారు. మార్కెట్ యార్డ్ గోదాములు గాని సహకార సంఘాల గోదాములు గాని లేదా సమీపంలోని ఏదైనా మంచి భవనాలలోకైనా సురక్షితంగా ధాన్యాన్ని తరలించి భద్రపరచాలన్నారు. టార్పాలిన్ పట్టలు లేక ధాన్యం తడిసిపోయిందని రైతు ఇబ్బంది పడకుండా భరోసా కల్పించాలన్నారు. ఎక్కడైనా ధాన్యం తడిస్తే టార్పాలిన్ పట్టలు ఇవ్వరా లేదా అని విచారించి అందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసారి శనివారం, ఆదివారం రెండు రోజులు అధికారులందరూ వారి కార్య స్థానాల్లో అందుబాటులో ఉండి తుఫాను సహాయక కార్యక్రమాలను ముందస్తుగా చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మోతాదులో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. అన్ని స్థాయిల్లోనూ వాహనాలు సిద్ధంగా ఉంచుకొని ధాన్యాన్ని మిల్లులకు పంపించాలన్నారు. రానున్న దిత్వా తుఫాను గురించి రైతులందరికీ సంపూర్ణ అవగాహన కలిగించి ధాన్యం రక్షించే బాధ్యత వ్యవసాయ అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. మత్స్యకారులు ఎవరు చేపల వేటకు సముద్రం లోపలికి వెళ్లకుండా సూచనలు తెలపాలన్నారు. సముద్రంలో చేపలు వేటకు ఇదివరకే వెళ్లిన మత్స్యకారులను వెంటనే తీరానికి పిలిపించాలన్నారు. మురికి కాలువలు అన్నీ పూడికలు తీసివేసి నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా, వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు గతంలో మాదిరే నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇప్పటినుండే వారికి కేటాయించిన మండలాల్లో పర్యటించి ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించేలా చూడాలన్నారు.గర్భవతులు, డయాలసిస్ రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ముందుగానే ఆసుపత్రులకు చేరవేయాలన్నారు. వర్షాలకు పాములు వచ్చే అవకాశం ఉన్నందున పాముకాటు విరుగుడు మందును అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచాలన్నారు.సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని ఇప్పటికే క్షేత్రాధికారులందరితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించామన్నారు. జిల్లాలో రైతులు 1,90,000 రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. జిల్లాలో 1.55 లక్షల హెక్టార్లలో వరి పంట సాగు చేశారంటూ ఇప్పటివరకు 50 వేల హెక్టార్లలో వరి పంటలు కోత కోయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. వచ్చే 2 వారాల్లో ధాన్యం సేకరణ 2 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంటుందన్నారు. జిల్లాలో మొత్తం 7,600 టార్పాలిన్ పట్టలు అందుబాటులో ఉన్నాయని, మండలాల వారీగా వాటిని పంపిణీ చేస్తున్నామని, ఎవరికి ఎన్ని కావాలన్నా సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో 20 పట్టలు దాకా అందుబాటులో ఉంచామన్నారు.అధికారులందరూ సమన్వయంతో పనిచేసే రైతులకు కావలసిన తార్పాలిన్ పట్టలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు రమణ రావు, సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్టిఓ స్వాతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, డిపిఓ జే.అరుణ, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, బీసీ సంక్షేమ అధికారి రమేష్, మార్క్ఫెడ్ డి ఎం మురళీకృష్ణ, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్ తదితర జిల్లా అధికారులు ఆన్లైన్లో క్షేత్రాధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రంగంలో 'అపోలో ఫార్మసీ' సరికొత్త అధ్యాయం



## ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 7,000వ దుకాణం

## భారతదేశంలో అతి పెద్ద ఫార్మసీ నెట్‌వర్క్

**విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** నాణ్యమైన మందులకు నమ్మకమైన చిరునామా అది.. నాలుగు దశాబ్దాల ఆరోగ్య సేవలో నిబద్ధతకు నిదర్శనం అది.. అదే 'అపోలో ఫార్మసీ'. దేశ నలుమూలలా విస్తరిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన అపోలో సరికొత్త మైలురాయికి చేరుకుంది. అపోలో ఫార్మసీ నెట్‌వర్క్ ఇప్పుడు ఏడువేల దుకాణాలతో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 7,000వ దుకాణాన్ని ప్రారంభించడంతో ఇది సాకారం అయింది. ఈ సందర్భంగా అపోలో హెల్త్‌కో ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభనా కామినేని మాట్లాడుతూ భారతీయులలో ఎనభై శాతం మంది అపోలో ఫార్మసీకి నలభై నిమిషాల దూరంలోనే ఉంటున్నారని తెలిపారు. రోజుకు పది లక్షలకు పైగా ఆర్డర్లు ఇస్తున్నామన్నారు. ఈ 7,000వ దుకాణం మైలురాయి ప్రజలు మా మీద ఉంచిన నమ్మకానికి ప్రతీక అన్నారు. యాక్సెస్‌ను మరింతగా పెంచడం, ఫార్మసీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంపై దృష్టి పెడతామన్నారు. అపోలోను మొదటి, అత్యంత నమ్మకమైన ఆరోగ్య భాగస్వామిగా నిలబెట్టడం మా లక్ష్యమన్నారు. అపోలో ఫార్మసీ పరిధి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అపోలో 24/7 ద్వారా మరింత బలపడిందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ 19,000 పైగా పిన్ కోడ్‌లకు డెలివరీ చేస్తుందన్నారు. ప్రధాన మెట్రో నగరాలలో త్వరిత డెలివరీ సేవలు అందిస్తుందని తెలిపారు. ఇదే యాప్ ద్వారా అపోలో వైద్యులతో వర్చువల్ కన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ సేవలు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, కస్టమైజ్డ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్లు వంటి అపోలో విస్తృత ఆరోగ్య సేవలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయన్నారు. అపోలో ఫార్మసీ దేశమంతటా 7,000 ఫార్మసీలతో అతిపెద్ద నెట్వర్క్ గా ఉందన్నారు. రెండో అతిపెద్ద ఫార్మసీ చైన్‌తో పోలిస్తే రెండు రెట్లు పెద్దదన్నారు. 1.25 లక్షల ఎస్కేయూలు డెలివరీ, 19,000 పైగా పిన్‌కోడ్‌లు సేవల పరిధిలో ఉన్నాయన్నారు. 50,000 పైగా ఉద్యోగులు, కోటికి పైగా 'అపోలో సర్కిల్' సభ్యులతో కూడి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అపోలో ఫార్మసీ సీఈఓ పీ జయకుమార్ మాట్లాడుతూ నలభై ఏళ్ల అనుభవం, అధిక విస్తృతి, ఒమ్నీ చానల్ మోడల్ ఇవన్నీ దేశ ఆరోగ్య అవసరాలను వేగంగా, నమ్మకంగా తీర్చే శక్తిని ఇస్తున్నాయని పేర్కొన్నారు. రోజుకు రెండు కొత్త దుకాణాలను ప్రారంభించడం ద్వారా మా నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించనున్నామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మా కస్టమర్లను వంద మిలియన్లకు పెంచుతామన్నారు. అత్యుత్తమ నాణ్యత గల మందులు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడటం మా లక్ష్యమన్నారు. అపోలో మరో ప్రధాన స్థాయి మైలురాయిని చేరుకుంది. దేశంలో అతి పెద్ద చెల్లింపు ఆరోగ్య లాయల్టీ ప్రోగ్రామ్‌గా ఉన్న 'అపోలో సర్కిల్' ఇప్పుడు 10 మిలియన్ సభ్యుల సంఖ్యను దాటింది. అపోలో కేర్ ఎకోసిస్టమ్‌లో అందించే ప్రత్యేక విలువ ఆధారిత సేవల వల్ల ఈ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా వేగంగా వృద్ధి చెందింది.

**అపోలో హెల్త్‌కో గురించి...** అపోలో హెల్త్‌కో దేశంలోనే అతి పెద్ద ఫార్మసీ రిటైల్ నెట్‌వర్క్ 7,000 దుకాణాల అపోలో ఫార్మసీని నిర్వహిస్తుంది. ఇది 19,000 పైగా పిన్‌కోడ్‌ల ద్వారా వినియోగదారులకు సేవలు అందిస్తోంది. దేశంలో అగ్రగామి డిజిటల్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫారమ్ అపోలో 24/7 కూడా అపోలో హెల్త్‌కో పరిధిలోనే పని చేస్తుంది. ఒమ్నీ చానల్ ఎకోసిస్టమ్ ద్వారా రోజుకు సుమారు లక్ష మందులను హోం డెలివరీ, నెలకు 3 లక్షల వైద్యుల కన్సల్టేషన్ బుకింగ్లు, నెలకు 1.5 లక్షల డయాగ్నస్టిక్ బుకింగ్లు నిర్వహిస్తూ.. 4.4 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులకు సేవలు అందిస్తోంది. వినియోగదారులకు నేరుగా అందించే సేవలతో పాటు అపోలో హెల్త్‌కో ఫార్మాస్యూటికల్ పంపిణీ విభాగంలో కూడా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఇందులో పెద్ద స్థాయిలో ఔషధాలు, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు, వెల్‌నెస్ ఉత్పత్తుల కొనుగోలు, పంపిణీ ఉన్నాయి. అత్యాధునిక సాంకేతికత, కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు, విశ్వసనీయమైన క్లినికల్ నైపుణ్యంతో ముందుకు సాగుతున్న అపోలో హెల్త్‌కో భారతదేశంలో సమగ్ర, వినియోగదారుడిని కేంద్రంగా ఒమ్నీ చానల్ హెల్త్‌కేర్ భవిష్యత్తును మలుస్తోంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259



## 'దోస్త్ సేల్స్' కార్యక్రమాన్ని విస్తరించిన శామ్‌సంగ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన ఫ్లాగ్‌షిప్ 'శామ్‌సంగ్ డిజిటల్ అండ్ ఆఫ్‌లైన్ స్కిల్స్ ట్రైనింగ్ (దోస్త్) సేల్స్' కార్యక్రమాన్ని భారీ స్థాయిలో విస్తరించింది. ఈ చొరవలో భాగంగా, తక్కువ సేవలు అందే కమ్యూనిటీలకు చెందిన 9,400 మంది యువతకు ఫ్రంట్‌లైన్ రిటైల్ పాత్రల కోసం శిక్షణ ఇవ్వబడుతుంది. నైపుణ్యం కలిగిన, భవిష్యత్తు సిద్ధంగా ఉన్న శ్రామిక వర్గాన్ని తీర్చిదిద్దడం ద్వారా సమ్మిళిత ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న శామ్‌సంగ్ నిబద్ధతను ఈ విస్తరణ మరింత బలోపేతం చేస్తుంది. 2021లో ప్రారంభించినప్పటి నుండి, దోస్త్ సేల్స్ ప్రోగ్రామ్ భారతదేశ వేగంగా విస్తరిస్తున్న వ్యవస్థీకృత రిటైల్ రంగానికి బలమైన టాలెంట్ పైప్‌లైన్‌ను సృష్టించింది. ఈ సంవత్సరం ప్రారంభమైన దోస్త్ సేల్స్ 4.0తో, ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, టెలికాం సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ భాగస్వామ్యంతో శామ్‌సంగ్ తన స్కిల్లింగ్ మిషన్‌ను రెట్టింపు చేస్తోంది.

## డిసెంబర్ 1 వరకు అమెజాన్ ఇండియా బ్లాక్ ఫ్రైడే సేల్

**విజయవాడ మేజర్ న్యూస్ :** అమెజాన్ ఇండియా బ్లాక్ ఫ్రైడే సేల్, ప్రకటించింది. నవంబర్ 28 మొదలుకుని డిసెంబర్ 1వ తేదీ వరకు లైవ్. యాపిల్, సామ్సంగ్, హెచ్పి, బాత్ అండ్ బాడీ వర్క్స్, ప్రెస్టీజ్, సెల్లో, టైటన్, లోరియేల్, ప్యూమా, వన్ ప్లస్, ఇంకా మరెన్నో అగ్రశ్రేణి బ్రాండ్లకు చెందిన గృహాలంకరణ, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, సౌందర్యసాధనాలు, దుస్తుల వంటి వివిధ విభాగాలకు చెందిన లక్షలాది ముందస్తు డీల్సును కస్టమర్లు యాక్సెస్ చేయగలుగుతారు. షాపింగ్‌ను సులభతరం చేసేందుకు కస్టమర్లు, న్యూ డీల్ డ్రాప్ వంటి కూర్చి పెట్టిన డీల్సును, బ్లాక్ ఫ్రైడే బెస్ట్ బ్రాండ్లు, ట్రెండింగ్ డీల్స్, 8పిఎమ్ డీల్స్, అప్ గ్రేడ్ 99కి నో కాస్ట్ ఈఎంఐ, మా అగ్రగామి పిక్స్ నుండి కస్టమర్ల మోస్ట్ లవ్డ్, అగ్రశ్రేణి 100 ఇన్ఫ్లుయెన్సర్ ఫేవరెట్స్, ట్రెండింగ్ ఉత్పత్తుల పై కొత్త డోర్ బస్టర్ డీల్స్, ట్రావెల్ స్టోర్, వెడ్డింగ్ స్టోర్, గిఫ్టింగ్ స్టోర్, ఇంకా వింటర్ సామాగ్రులు, ఎక్స్ఛేంజ్ మేలా వంటి రోజువారి థీమ్డ్ సెలక్షన్స్ కోసం షాపింగ్ చేసి, యాక్సిస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్డిఎఫ్సి, అమెజాన్ పే ఐసీఐసిఐ క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై 10 శాతం వరకు ఆదా చేసుకోవచ్చు. ఏఐ పవర్డ్ అమెజాన్ ఇండియా, షాపింగ్ ను అనాయాసంగా, సునాయాసంగా మలుస్తోంది.

# నియోజకవర్గంలో ఇప్పటివరకు 11,141 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## రైతులకు రూ.26,39,63,713లు చెల్లింపు : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఇప్పటివరకు 11,141 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.26,39,63,713లు చెల్లించినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన చల్లపల్లిలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడి ధాన్యం విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చల్లపల్లి మండలంలో 2,622 మెట్రిక్ టన్నులు, ఘంటసాల మండలంలో 5,664 మెట్రిక్ టన్నులు, మోపిదేవి మండలంలో 2,565 మెట్రిక్ టన్నులు, నాగాయలంక మండలంలో 45 మెట్రిక్ టన్నులు, కోడూరు మండలంలో 245 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములు అయిన సహకార సంఘాల చైర్మన్లు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ప్రతి రైతుకు మేలు చేయటమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితి



నేపథ్యంలో ఆరబెట్టిన ధాన్యం మిల్లులకు తరలించే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

# రోడ్లపై ఆరబోసిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన అధికారులు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ కుమార్ ఆదేశాల మేరకు చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో అధికారులు రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించారు. తుఫాను వార్తలతో యంత్రాల ద్వారా గ్రామాల్లో ముమ్మరంగా వరికోతలు సాగుతున్న నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని ఎక్కడికక్కడ హైవేపై, రోడ్లపై అరబోసుకుంటున్నారు. నెలాఖరుకు తుఫాను ప్రభావం ఉంటుందనే సమాచారంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. జేసీ ఆదేశాలతో రంగంలోకి దిగి రోడ్లపై అరబోసుకున్న ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి తేమశాతం పరిశీలించి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించి ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. చల్లపల్లి మండలం వెలివోలు, పుచ్చగడ్డ, వక్కలగడ్డ, లక్ష్మీపురం, మాజేరు గ్రామాల్లో తహసీల్దార్ డి.వనజాక్షి పర్యటించారు. రోడ్లపై అరబోసిన ధాన్యం పరిశీలించి రైతులతో మాట్లాడారు. 22, 23 తేమశాతం వరకు ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్లను, లారీలను పిలిపించి బస్తాలను లోడుచేయించి మిల్లులకు తరలించారు. శుక్రవారం సుమారు నాలుగు వేల బస్తాలు కొనుగోలు చేసినట్లు తహసీల్దార్ వనజాక్షి తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం సిద్ధంగా ఉంచిన వాహనాలతోపాటు మిల్లర్ల సహాయంతో అదనంగా వాహనాలు రప్పించారు. తుపాను బారిన పడకుండా పంటను కాపాడేందుకు అధికారులే దగ్గరుండి ధాన్యం తరలింపు కార్యక్రమం చేపట్టారు. వీఆర్వోలు పరిశ కిరణకుమార్, ప్రతిమ, ముదునూరి అమలేశ్వరరావు, సీఈవోలు చక్రపాణి, నాగేశ్వరరావు, వెంకటేష్ లతో పాటు ఆయా గ్రామాల వీఆర్వోలు, సొసైటీ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు. ధాన్యం తరలింపులో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, గొనె సంచులు కావాలన్నా..వాహనాలు అవసరం అయినా చల్లపల్లి తహశీల్దార్ ను (99086 64610) సంప్రదించాల్సిందిగా తహశీల్దార్ వనజాక్షి సూచించారు.

## జిపిఎస్ లేని లారీలకు అవకాశం కల్పించాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వలన వరి పంటకి మానుగాయి సోకి పంట దిగుబడి తగ్గిందని, మరోపక్క నూర్చిన ధాన్యం రంగు మారిందని మిల్లర్లు రైతులు వద్ద కొనుగోలు నిలుపుదల చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా గ్రామంలో యంత్రాల ద్వారా నూర్పుళ్ళు జరిగిన ప్రతి గింజ ను యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేసి రైతుల ఆదుకోవాలని కృష్ణా జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని శుక్రవారం అయ్యంకి, కారకంపాడు, చినముత్తేవి, అవిరిపూడి గ్రామాలలో పర్యటించి నూర్చి పరదాలపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించినారు. ఈ సందర్భంగా చినముత్తేవి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ దిత్వా తుఫాను పరిస్థితి నేపథ్యంలో నూర్చిన పతి గింజను రైతుల వద్ద సేకరించి ఆయా మిల్లర్లు తరలించాలని రైతులు నష్టపోకుండా కాపాడాలని, అన్ని గ్రామాలకు కావలసిన గోనె సంచులు, లారీలు పరదాలు, సప్లై చేయాలని, జిపిఎస్ లేని లారీలకు కూడా తుఫాన్ నేపథ్యంలో అనుమతి ఇచ్చి రోడ్లపై ధాన్యం నిల్వ లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. రంగు మారిన ధాన్యం బియ్యపు గింజ ఏమాత్రం నష్టపోలేదు వడ్ల గింజపై మానుగాయ కలర్ మాత్రమే అతుక్కుని రంగు మారినట్టుగా కనిపిస్తుందని. ప్రభుత్వ అధికారులు, రైస్ మిల్లర్లు పరిశీలించి రంగు మారిన ధాన్యాన్నికి నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణరావుతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, KANAMARLAPUDI BULLI MASTAN (old name) S/O KANAMARLAPUDI Veeraraghaviah, resident of D.No: 2-99, Koduru, Krishna, Ap 521328. I have changed my name as Kanamarlapudi Bullimastan Rao (New Name) S/O KANAMARLAPUDI Veeraraghaviah, Here After my name is known as kanamarlapudi Bullimastan Rao (New Name), s/o kanamarlapudi Veeraraghaviah



## బూత్ బలోపేత ప్రచారంలో ఐడిసి డైరెక్టర్ అంకెం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశానుసారం బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం కేతవిరుని పాడు గ్రామ పరిధిలోని బూత్ నంబర్ 71లో జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని అబ్జర్వర్ గా పాల్గొన్నారు, ఈ సమావేశంలో 71వ బూత్‌లో గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడం పై విశ్లేషణ చేసి బూత్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొని,తదనంతరం 71 బూత్ లో సమస్యల గురించి తెలుసుకొని, సంక్షేమ పథకాల గురించి వివరించారు.

## పూలే వర్ధంతి సందర్భంగా నివాళలర్పించిన టీడీపీ శ్రేణులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలోని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంస్కరణ వాదిగా, అంటరానితనం అస్పృశ్యత నివారణకు అన్ని కులాలకు మతాలకు సామాజిక న్యాయమే ఎజెండాగా స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడిన యోధులు మన జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు యువత పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.42 లక్షల సాయం అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తాజాగా రూ.42 లక్షల ఆర్థిక సహాయం 53 మంది లబ్ధిదారులకు మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. జి.కొండూరు గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రియంబర్స్మెంట్ చెక్కులతో పాటు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం సందేశ పత్రాలను శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. 42మందికి రూ.21,95,225ల రియంబర్స్మెంట్ చెక్కులు మంజూరు కాగా, 11మందికి రూ.20,50,000లు లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో మంజూరైంది. వీటిని అందచేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్దిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### డాక్టర్ డి సాయి శరణ్య



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోధ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తునట్లు వైద్య అధికారి డాక్టర్ డి. సాయిశరణ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి శరణ్య మాట్లాడుతూ క్యూ లెక్స్ దోమ కాటు వలన బోదకాలు వస్తుందని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఈ దోమ మురుగు నీటిలో ఉంటుంది. ఈ దోమ కుట్ట కుండా తగు జాగ్రత్తలు తీసుకుని అందరు పరీక్షలు చేపించుకోవలసినదిగా తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి పిఎస్. రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్. వాణిశ్రీ, మహిళ సూపర్వైజర్ ఎల్. రత్న కుమారి, సూపర్ వైజర్ ఎస్. రవి కుమార్, ఎన్ఎంలు, ఆశ లు పాల్గొన్నారు.

## బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ 51వ పుట్టినరోజు సందర్భంగా మెగా మెడికల్ క్యాంపు







**నాగాయలంక నవంబర్ 28 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పర్రచివర గ్రామపంచాయతీ సన్నిధిలో బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు 51వ పుట్టినరోజు సందర్భంగా ఉచిత వివిధ ఆరోగ్య సమస్యలపై మెగా వైద్య శిబిరము, ఉచిత మెడికల్ క్యాంపు క్యాన్సర్ పట్ల అవగాహన మహిళలకు ఉచిత పరీక్షల కోసం క్యాన్సర్ నివారణకు ఉచిత బస్సు లో పరీక్షలు నిర్వహించినారు. ఉచిత వైద్య శిబిరంలో 450 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి అవసరమైన ఆపరేషన్ కొరకు మణిపాల్ హాస్పిటల్ వద్దకు, ఇచ్చినటువంటి ఫోన్ నెంబర్లు ద్వారా సంప్రదించి డాక్టర్ల సలహా మేరకు ఆపరేషన్లకు రమ్మని తెలియ చేసినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి 51వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి పుట్టి పెరిగిన ఊరిని మరవకుండా పేద ప్రజలకు సహాయార్థం ఉన్నత స్థితిలో ఉన్నను మారుమూల ప్రాంతమైన పుట్టి పెరిగిన గ్రామాన్ని ప్రదేశాన్ని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో దయాగుణం అని ఇంకా మరి ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని కోరుతున్నామని సన్మానం చేసి, స్వతంత్రంగా ఎదగాలి అంటే క్రమశిక్షణ లాంటి గొప్ప లక్షణాలు కలిగిన రాఘవేందరావు మట్టిలో మాణిక్యంలా యువతకు స్ఫూర్తి అని తెలుపుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ దీవి సీమ ప్రగతికి రాఘవేంద్రరావు ఇక్కడ కూడా పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు స్ఫూర్తిదాయక విజయాలు సాధించిన రాఘవేంద్రరావు తన స్వగ్రామానికి చేస్తున్న సేవలను ప్రశంసించినారు పర్రచివర గ్రామానికి గత టిడిపి ప్రభుత్వ హాయంములో వాడ వాడ లా చంద్రన్న బాట కార్యక్రమం ద్వారా 60 లక్షలు కేటాయిస్తే పనులు పూర్తి కాలేదు అన్నారు కుటమి ప్రభుత్వంలో పర్రచివర పంచాయతీ పరిధిలో 34 లక్షలతో సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు 2.50 లక్షల కోట్లతో గణితేశ్వరం పర్రచివర ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేసినామన్నారు పరచివరా దేన్దలపురం ప్రధాన రహదారి నిర్మాణానికి 5.52 కోట్లతో ప్రతిపాదన రూపొందించి ఎంపీ తో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు త్వరలో ఈ రోడ్డు కూడా మంజూరు అవుతుందని తెలిపారు బొండాడ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ బొండాడ నీలిమ చేస్తున్న విస్తృత సమాజ సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి. పపారావు డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ నియోజకవర్గ యువ నాయకులు మండలి.వెంకటరామ్ (రాజబాబు ) రాఘవేంద్రరావు తనయుడు బొండాడ జితిన్ చంద్ర సి ఎఫ్ ఓ బరతం సత్యనారాయణ సీఈవో ఆర్ శ్రీనివాసరావు హెచ్ఆర్ విభాగం హెడ్ వంగర కుమార్.సీనియర్ నాయకురాలు బోగాది రమాదేవి డాక్టర్ వంగర శేషగిరిరావు ఫౌండేషన్ అధికారులు బొండాడ గ్రూప్ పెద్దలు ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొనినారు.

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తొలగించాలి



**గన్నవరం, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం జీవీ రవిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులకు విధిస్తున్న బోధనేతర పనులను పూర్తిగా తొలగించాలని, యాప్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. 2011కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలిపారు. సరిపడా పనిదినాలు ఉన్న నేపథ్యంలో రెండవ శనివారం సెలవు ఇవ్వాలని, పరీక్షల విధానంలో మార్పులు చేసి పాత పద్ధతులలోనే పరీక్షలు నిర్వహించాలని సూచించారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ మాట్లాడుతూ బోధనేతర పనుల వల్ల ఉపాధ్యాయులు విద్యాబోధనపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారన్నారు. యాప్‌ల భారం కారణంగా ఉపాధ్యాయుల సమయం వృథా అవుతోందని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఉపాధ్యాయులపై భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమామహేశ్వరరావు, ఎం.డి. షాకత్ హుస్సేన్, పి. ప్రసాదరావు, సీతారామయ్య, కర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదికగా ప్రజాదర్బార్ నిర్వహిస్తునట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. జి.కొండూరు మండల పరిషత్తు కమ్యూనిటీ హాల్లో ప్రజదర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి సమస్యలపై స్వయంగా అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను విని వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు.. మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘననివాళి ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పూలేస్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెడుతున్న కూటమి ప్రభుత్వంఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. వచ్చేవారం మైలవరంలో ప్రజాదర్బారు రెవెన్యూ శాఖ పరిధిలోని భూమికి సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నందున వచ్చే వారం జిల్లా కలెక్టరును ఆహ్వానించి మైలవరంలో నియోజకవర్గ స్థాయిలో ప్రజాదర్బారు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజదర్బార్ వేదికలో అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడ వచ్చే సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. బాధ్యతయుతంగా పని చేయాలన్నారు సమస్యలపై 86 అర్జీలు అందజేత.మండల వ్యాప్తంగా ప్రజలు విచ్చేసి 86 మంది వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. సంక్షేమ పథకాలు వర్తింపునకు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని, పంచాయతీ రాజ్, రెవెన్యూ, జలవనరుల శాఖ పరిధిలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు లంక నాగేశ్వరరావు డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు




**మొవ్వ మేజర్ న్యూస్:** కుట్టు శిక్షణ ద్వారా బాలికలకు మెండుగా ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని స్థానిక శాసనసభ్యులు వర్ల. కుమార్ రాజా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మొవ్వ వి. ఎస్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో "నైపుణ్యాల శిక్షణ శిబిరం" ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ గతంలోని రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ పథకాన్ని భర్తీ చేస్తూ, ఉన్నత విద్యలో అభ్యాసం, సమానత్వం, బాధ్యత, సరసత్వం, నాణ్యత వంటి అంశాలపై కొత్త దృష్టిని కేంద్రీకరిస్తూ మహిళా విద్యార్థుల్లో స్వయం ఉపాధి నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా టైలరింగ్ లో ప్రాక్టికల్ శిక్షణ" అనే శిక్షణ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని మాట్లాడుతూ మహిళా విద్యార్థులకు టైలరింగ్‌లో అనుభవపూర్వక మార్కెట్‌లో ఉపయోగపడే నైపుణ్యాలను అందించడానికి రూపొందించబదిందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఉద్యమిత్వ సామర్థ్యాలు మరింత మెరుగుపడేలా ఉంటుందన్నారు. ప్రాక్టికల్ శిక్షణ అందించడం ద్వారా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, స్వతంత్రతను, ఉద్యమిత్వ భావనను పెంపొందిస్తుందన్నారు. అలాగే ఫ్యాషన్ రంగంలో అవకాశాలను అన్వేషించే సామర్థ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా విద్యార్థులు ప్రాథమిక టైలరింగ్ పద్ధతులు, ఫ్యాషన్ డిజైన్, ప్యాటర్న్–మేకింగ్, వ్యాపార ప్రణాళిక, ఉద్యమిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలరన్నారు. అనుభవజ్ఞులు, ఆయా రంగాల్లో నిపుణుల మార్గదర్శకత్వంతో, అభ్యాసానికి, పంచుకోడానికి, ఎదగడానికి అనువైన వాతావరణాన్ని ఈ ట్రైనింగ్ శిక్షణ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వ సర్పంచ్ టి. పూర్ణచంద్రరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వి. పరిశుద్ధ రాజు, ఎంపీడీఓ డి. సుహాసిని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పి. శ్రీకాంత్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం

**పెడన, మేజర్ న్యూస్ :** ఆధునిక వ్యవసాయానికి ఈ వేదికగా, మన రైతన్నలకు సాగులో ఉన్న సమస్యలపై శాస్త్రీయ పరిష్కారాలు, కొత్త పంట రకాలు దిగుబడి పెంచే ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పెడన మండలం గురివిందగుంట గ్రామంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆధునిక వ్యవసాయానికి ఈ వేదికగా, మన రైతన్నలకు సాగులో ఉన్న సమస్యలపై శాస్త్రీయ పరిష్కారాలు, కొత్త పంట రకాలు, దిగుబడి పెంచే ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వ సహకారంతో రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మన కూటమి ప్రభుత్వం, కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరమన్నారు. పంట నాటినప్పటి నుండి కోసే వరకు, ఆఖరికి మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ రైతన్నలకు అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తూ, రైతుల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు



తక్షణమే ఆదేశాలు జారి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు జడ్పిటిసి అర్జ నగేష్ వ్యవసాయ అధికారి జెన్నీ సచివాల అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.



## సామాజిక విప్లవ పితామహుడు జ్యోతిరావు పూలే

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** సామాజిక విప్లవ పితామహుడు, బడుగు బలహీనవర్గాల కోసం పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే పోరాటం ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో శుక్రవారం పూలే వర్ధంతిని నిర్వహించారు. స్త్రీ విద్యకు బాటలు వేసిన పూలే సతీమణి సావిత్రిభాయి పూలేను చదివించి తొలి ఉపాధ్యాయినిగా చేసి మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించారని తెలిపారు. సామాజిక న్యాయం ఎంతగానో పోరాడిన పూలేను అంబేద్కర్ గురువుగా భావించారన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, వార్డుసభ్యుడు మీర్ రిజ్వాన్, ప్రజాసంఘాల నేతలు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, బుల్లా కిషోర్, బత్తుల ప్రసాద్, ఉప్పల సాంబశివరావు, అల్లూరి బాబూరావు, బళ్లా మదుసూధనరావు, జగ్గవరపు బాబూరావు, సిద్ధాబత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మాదకద్రవ్యాలు దుర్వినియోగంపై అవగాహన

### నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్



**గన్నవరం, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరంలోని సమగ్ర శిశు అభివృద్ధి కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగం అంశాలపై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో అవసరమని, యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్య వ్యసనం క్రమంగా ప్రజారోగ్య సమస్యగా మారుతోందని, వీటికి అలవాటు పడిన యువత చదువులు వదిలి సర్వస్వం కోల్పోయే పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అలాగే సోషల్ మీడియా ప్రయోజనాలతో పాటు దుష్ప్రభావాలు కూడా ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలకు బానిసలవడం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, జూదం, సైబర్ వ్యసనాలు, లైంగిక వ్యసనాలు, పోర్నోగ్రఫీ, ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడటం వంటి సమస్యలు యువతలో పెరుగుతున్నాయని చెప్పారు. దీని ప్రభావం మెదడు మీద పడడంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ వ్యసనాల నుంచి బయటపడేందుకు వైద్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజం కలిసి సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ తరహా సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు, యువతకు నూజివీడు మండలం పొలసానపల్లిలోని బోస్కో డీ–అడిక్షన్ కేంద్రం, పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో ఉచిత సేవలు అందుబాటులో ఉన్నాయని, సహాయం కోసం 9490492020 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ నాగ పద్మావతి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అంగన్‌వాడీ టీచర్స్‌కు అవగాహన కల్పించడంలో నవజీవన్ బాల భవన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి. వెంకటేశ్వరావుతో పాటు గన్నవరం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు ఆద్యుడు పూలే...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అఖండ భారతదేశంలో స్త్రీ విద్యకు ఆద్యుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భముగా శుక్రవారం విశ్వవిద్యాలయం లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి వంద సంవత్సరాల ముందే మహిళలకు విద్య అవశ్యకతను గుర్తించి వారి కోసం పాఠశాలలు, వసతి గృహాలు కట్టించిన నిజమైన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. అందుకే డా. బిఆర్ అంబేడ్కర్ తన గురువు పూలే అని ప్రకటించుకున్నారన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ బిల్లు తీసుకురావడానికి స్ఫూర్తి పూలే, అంబేడ్కర్ లని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష తదితరులు ప్రసంగించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సహాయ ఆచార్యులు దుర్గా ప్రసాద్, శాంతి కృపా, కవిత, రామాంజనేయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తయారుకాని పంటను కోయొద్దు : ఏవో డి అనూష



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కొంత మంది రైతులు తయారుకాని వరి పంటను హడావిడిగా కోస్తున్నారనీ. తయారుకాని పంటను మిల్లర్స్ తీసుకోరు, తీసుకున్నా చాలా తక్కువ ధర వస్తుందని ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి డి. అనూష రైతులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఈ విషయం గమనించాల్సిందిగా రైతులకు తెలిపారు. ఇప్పటికే వరి పంటను కోత కోసి 23% తేమ వరకు ఉన్న ధాన్యంను ప్రథమ ప్రాధాన్యత తో మిల్లులకు తరలించే ఏర్పాట్లు చెయ్యటం జరుగుతుందని ఏవో అనూష తెలిపారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని కోరుతూ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం. సుందర్రావు, డాక్టర్ సిహెచ్. ఆనంద్ కుమార్ శుక్రవారం వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు వర్ల. కుమార్ రాజాను కలసి వినతిపత్రం అందించారు. గత 25 ఏళ్లగా డిగ్రీ, జూనియర్ ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్లగా చాలీచాలని జీతంతో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నామని, ఎన్నికలకు ముందు జి.ఓ.నెం114 ఉత్తర్వులు ప్రకారం కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరిస్తున్నామని గత ప్రభుత్వం చెప్పి ఎన్నికల నియమావళిని అడ్డుపెట్టుకుని క్రమబద్ధీకరించకుండా మోసం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఎమ్మెల్యే కుమార్ రాజాను కోరారు.

## వరిలో కలుపు యాజమాన్యంపై అవగాహన



**మొవ్వ మేజర్ న్యూస్:** వరిలో కలుపు యాజమాన్యం రైతులకు కలుపు నియంత్రణపై మండల కేంద్రమైన మొవ్వ భీమేశ్వరాలయం కళావేదిక పై శుక్రవారం "వరిలో కలుపు యాజమాన్యం అనే సమాచార కార్నర్‌నుశుక్రవారంబాపట్ల వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థినులు దీప్తి, కృపారాణి, జస్వంత్ వల్లి, దుర్గా భువనేశ్వరి, జాస్మిన్‌ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సమాచార కేంద్రం ద్వారా పొలాలలో కలుపు అంశంపైరైతులకు సవివరంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొని తమ అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. కలుపు నియంత్రణపై సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ సమాచార కార్నర్ ద్వారాముఖ్యంగా కలుపు మొక్కలజాతులు, వాటి లక్షణాలు పంటల దిగుబడిపై కలుపు ప్రభావం,యాంత్రిక, సాంప్రదాయ, రసాయన, జీవపద్ధతుల ద్వారా కలుపు నియంత్రణ సురక్షితంగా కలుపు మందుల వినియోగంపై జాగ్రత్తలు శ్రామిక వ్యయాన్ని తగ్గించే సమర్థవంతమైన విధానాలు వెల్లడించారు.

## స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మించి తీరుతాం : ఎంపీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వతంత్ర సమరయోధుడు, ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నకు ఎన్ని అవరోధాలు వచ్చిన నిర్మించి తీరుతామని, మచిలీపట్నం పార్ల మెంట్ సభ్యులు, వల్లభనేని బాలశౌరి అన్నారు. శుక్రవారం మచిలీపట్నం లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అందించే పథకాలను ఎంపీ వల్లభనేని బాలశౌరి కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలసౌరి మా ట్లాడుతూ త్వరలో పట్టాభి స్మారక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయ నున్నట్లు తెలిపారు. పట్టాభి స్మారక భవనానికి కావలసిన నిధులు మంజూ రు చేసేందుకు యూనియన్ బ్యాంక్ సంసిద్ధంగా ఉంది అన్నారు. పట్టాభి స్మారక భవన నిర్మాణంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తో కూడా చర్చించామన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకా రం కౌన్సిల్ సమావేశంలో పట్టాభి స్మారక భవనం కోసం సానుకూలంగా స్పందించడం అవసరం అన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వమే తీర్మానించి త్వర లో మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో ఎన్ ఓ సి ఇస్తుంది అన్నారు.జిల్లాలో బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించే విధంగా అండగా ఉంటామని ఫణి కుమార్ కు ఎంపీ వల్లభనేని బాలశౌరి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, బండి రామకృష్ణ, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, మోపర్తి సుబ్రమణ్యం, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, వేమూరి నాగ సాయి, నిమ్మగడ్డ శ్రీధర్, కృష్ణయ్య, జనసేన నాయకుడు, మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో చేతివృత్తులకే డిమాండ్

**ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మున్ముందు సాఫ్ట్ వేర్ రంగం కంటే చేతివృత్తులకే ఎక్కువ డిమాండ్ ఉంటుందని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక కృష్ణవేణి పారిశ్రామిక శిక్షణా సంస్థలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,చాట్ జిపిటి లాంటి ఆధునిక సాంకేతికత పెరుగుతున్న సందర్భంగా సాఫ్ట్ వేర్ రంగంలో నానాటికి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని అన్నారు. ఫోర్డ్,మహీంద్ర లాంటి సంస్థలలో వేలాదిగా మెకానిక్ ఉద్యోగాలు అవసరం ఉన్నట్లు సంస్థల ప్రతినిధులు తెలిపారన్నారు. నైపుణ్యం కలిగిన మెకానిక్, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్లు తదితర చేతి వృత్తుల వారికి పుష్కలమైన అవకాశాలు ఉంటాయన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కంటే చేతివృత్తుల ఉద్యోగులే మున్ముందు అత్యధిక వేతనాలు తీసుకుంటారన్నారు.దేశాన్ని నిర్మించే నవనిర్మాతలు చేతివృత్తుల వారేనన్నారు.కృష్ణవేణి ఐటిఐ లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తరగతి గదులు,పరికరాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలకు పదును పెట్టాలన్నారు. కరస్పాండెంట్ కొత్తగుండు రమేష్,సిబ్బంది సురేష్ బాబును సన్మానించారు.

## ఘనంగా మండలి విజయలక్ష్మి జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి జన్మదిన వేడుకలను కూటమి మహిళా నేతలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో కూటమి మహిళా నేతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి విజయలక్ష్మి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళ నేతలు ఎమ్మెల్యే సతీమణికి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, మోపిదేవి మండల మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, మాజీ వార్డు సభ్యురాలు రేపల్లె బాలమ్మ, అన్నపురెడ్డి వెంకటేశ్వరమ్మ, ఆకుల సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానం ఎస్.ఈ. సత్యానందం సహకారంతోనే..

**ఎస్.ఈ.కు చీఫ్ ఇంజనీరుగా పదోన్నతి**



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం విశిష్ట సేవలు అందించారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అభినందించారు. సి పి డి సి ఎల్ ఎస్ ఇ సత్యానందం చీఫ్ ఇంజనీరుగా పదోన్నతి లభించిన నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వారికి అభినందన కార్యక్రమం జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ శాఖ చాలా ముఖ్యమైన శాఖ అని పేర్కొంటూ ఆ శాఖ సరిగా పనిచేయకపోతే చాలా సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు సి పి డి సి ఎల్ ఎస్ ఈ సత్యానందం ఎంతగానో కృషి చేశారన్నారు. అలాగే ఇటీవల సంభవించిన మోంత తుఫానులో కూడా దెబ్బ తిన్న, పడిపోయిన విద్యుత్ స్తంభాలను ఎప్పటికప్పుడు పునరుద్ధరించి విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని ప్రశంసించారు. తదుపరి విద్యుత్ శాఖ ఎస్. ఈ. సత్యానందం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహకారంతో తాను సజావుగా విధులు నిర్వహించగలిగానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్.ఈ. సత్యానందంను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, హౌసింగ్ జిల్లా అధికారి పోతురాజు, పంచాయతీరాజ్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు రమణ రావు, సోమశేఖర్, డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా విద్యాధికారి పివిజే రామారావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, బీసీ నివాస ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి

**కమ్యూనిటీ హాలు ప్రారంభించిన ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎస్సీ, బీసీ నివాస ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం అవనిగడ్డ ఎనిమిదో వార్డులో నేరెళ్లపాలెం బస్టాప్ వద్ద నేషనల్ ధర్మల్ పవర్ కార్పొరేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.65 లక్షలతో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం జరిగింది. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి ఈ నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విస్తృతంగా కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని భవనాలు నిర్మిస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధులతో పాటు, సీఎస్ఆర్ నిధులు కూడా తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎంపీ సేవలు అభినందనీయం అన్నారు. పేదలకు ఉపయోగపడే భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించిన రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, డీసీఎంసీ చైర్మన్ బండి రామకృష్ణ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# పదినామినల్ రోల్స్ సబ్మిట్ చేసే విధానాన్ని సరళీకృతం చేయాలి

**ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి సుబ్రహ్మణ్యం**

**విజయవాడ మేజర్ న్యూస్ :** పదవ తరగతి నామినల్ రోల్స్ సబ్మిట్ చేసే విధానాన్ని సరళీకృతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపును పది సంవత్సరాల నుంచి మరో రెండు సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న నాలుగు మండలాలలోని ప్రైవేట్ స్కూల్స్ ను సందర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన హలో మిత్రమా ఎలా ఉన్నారు కార్యక్రమం సింగ్ నగర్ లోని శ్రీరామ్ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శ్రీరామ్ పాఠశాల కరస్పాండెంట్ బోనీ సురేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపును పది సంవత్సరాలు మరో రెండు ఏళ్లపాటు పొడిగించాలని కోరారు. ఎల్కేజీ నర్సరీ యూకేజీ గుర్తింపుకు గైడెన్స్ తక్షణమే విడుదల చేయాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఎన్ఓసి ఇస్తున్నారని దానిని ఐదు సంవత్సరాలకు పొడిగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ఆధారంగా 14 మీటర్ల ఎత్తు వరకు ఫైర్ ఎన్ఓసీ లేకుండా రాష్ట్రంలో కూడా ఆ నిబంధనను సరళీకృతం చేయాలని కోరారు. సింగిల్ విండో సిస్టంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఎడ్యుకేషన్ సొసైటీ లకు ఒక్కసారే రెన్యువల్ చేసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. కొన్ని విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల మీద అరాచకాలు సృష్టిస్తున్న దృశ్య వాటిని అధికారులే నియంత్రణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం జనార్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని సింహాచలం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ మాణిక్యాలరావు రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ గణపతి రావు, అసోసియేషన్ ప్రతినిధులు మోహన్ రెడ్డి శ్రీహరి రావు మల్లికార్జునరావు రామకృష్ణారెడ్డి రవిచంద్ర సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.



# మాక్ అసెంబ్లీలో విద్యార్థినిని సత్కరించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మాక్ అసెంబ్లీలో విద్యార్థినిని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో మైలవరం ఎంబీఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గుల్షన్ ఆరా ఎమ్మెల్యే పాత్ర పోషించింది. ఈ సందర్భంగా స్థానిక కూటమి నేతలతో కలిసి విచ్చేసిన విద్యార్థిని గుల్షన్ ఆరాను జి.కొండూరులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సర్టిఫికెట్, మెడల్ అందజేసి సత్కరించారు. ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణ లాంటి మంచి ఆలోచనలతో మంత్రి నారా లోకేష్ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకకు ఇటువంటి కార్యక్రమాలు దర్పణం పడుతున్నాయని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి లక్ష్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక రకాలైన కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని వెళ్తోందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. హిందూ కాలేజీలో మెప్మా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన వారికి శుక్రవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, పి. సాయిబాబు ఆధ్వర్యంలో గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ లు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు అందజేసారు. మంత్రి రవీంద్ర, ఎంపీ బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ నారాయణరావు లు మచిలీపట్నం పరిసర ప్రాంత యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రెండవ జాబ్ మేళాగా దీనిని నిర్వహిస్తున్నారన్నారు. ఈ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత 520 మంది హాజరు కాగా, 200 మంది పైగా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం హర్షించదగిన విషయం అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రస్థాయి పోటీలు నగరంలో నిర్వహించడం జరిగిందన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, పి. సాయిబాబు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రధాన రహదారిల్లో ఖచ్చితంగా మూడు రంగుల చెత్తబుట్టలు ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సీకే రెడ్డి రోడ్డు, మ్యూజియం రోడ్డు, దేవినగర్ మెయిన్ రోడ్డు, జీఎస్ రాజు రోడ్డు, మధురానగర్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగర పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రతిరోజు వ్యర్ధాలను ఇంటి వద్దనే విభజించి సేకరించాలని సేకరించిన వ్యర్ధాలను అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్లో వ్యర్ధాల నుండి సంపద సృష్టించాలని, శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రధాన రహదారుల్లో ఖచ్చితంగా మూడు రంగుల గల చెత్తబుట్టలు ఉండేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని. మూడు రంగుల చెత్తబుట్టల్లో, ఏ రంగు చెత్తబుట్టలో ఎటువంటి వ్యర్ధాలు వెయ్యాలో వాటిని తెలియపరిచే స్టిక్కర్లు వాటిపై ఉండేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్య నగర్ అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార నాణ్యత లో ఎటువంటి లోపం ఉండరాదని, విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన వసతుల్లో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు తమతమ అన్న క్యాంటీన్లను తప్పకుండా పరిశీలించాలని అన్నారు. ఈ పర్యటనలో పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) ఏ. శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి వేదికగా మారుతున్న ప్రజాదర్బార్



**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, పశ్చిమ నియోజక వర్గంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించటం జరుగుతుంది. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజాదర్బార్ వేదికగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలియజేశారు. పశ్చిమ నియోజకవర్గం గణపతి రావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ లో ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తో పాటు జిల్లా ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఎంపీ కేశినేని శివనాథ్ ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా దర్బార్ లో ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు. అలాగే వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగులు పెన్షన్లు కోసం ఆర్జీలు వచ్చాయి. పశ్చిమ నియోజకవర్గ వెల్డింగ్ అసోసియేషన్ ఎస్.ఎస్.ఎమ్.ఈ పార్క్ కోసం వినతి పత్రం సమర్పించారు. తమకు గౌరవం వేతనం ఇప్పించాల్సిందిగా కొంతమంది మస్జీద్ ఇమామ్, మౌజాన్ కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ వినతి పత్రం అందించటం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం వారు వారి కార్పొరేషన్ను తొందరగా ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాయకులు ఎవ్వరూ ప్రజలకు అందుబాటులో లేరన్నారు. ప్రతి పక్షంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తాము...అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి వారం ప్రజాదర్బార్ ద్వారా ప్రజల ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నదే ఐటి,విద్య శాఖల మంత్రి నారాలోకేష్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించడమే కాకుండా ఆ సమస్యలు వారం, పదిహేను రోజులలోపు పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన వేలాది ఆర్జీలను పి.జి.ఆర్.ఎస్ ఆన్ లైన్ ద్వారా వివిధ శాఖలకు పంపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎలక్ట్రిక్, హెల్త్, కార్పొరేషన్, రెవెన్యూ, సివిల్ సప్లై ప్రభుత్వాధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య అధ్యక్షుడు సొలంకి రాజు, సీనియర్ నాయకులు గుర్రం కొండ, మాజీ కార్పొరేటర్ ఖాదర్, బంకా నాగమణి, కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. మాధవ, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు కె.అరుణ, పత్తి నాగేశ్వరరావు, శ్యామ్ సుందర్, రాంబాబు, సురభిబాలు, శ్రీను, జోగేష్, శివ శర్మ, లోకేష్, నాగోతి రామారావు, ఈగల సాంబ, దుర్గ రావు, సుబ్బయ్య, జాహీద్, కుంచం దుర్గరావు, కొండా, నందకుమారి, ము రళీ, బడుగు వెంకన్న, క్లస్టర్ ఇన్చార్జ్ భవానీ ప్రసాద్, రేగళ్ల లక్ష్మణరావు, సుబ్బారెడ్డి, ధనేకుల సుబ్బారావు, సుకాసి కిరణ్, సీనియర్ నాయకులు ఎమ్.డి అన్సర్, ముదిరాజ్ శివాజీ, స్రవంతి, చల్లం రాజు సత్రం చైర్మన్ ముదికొండ శివ, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాసా ప్రాజెక్ట్ చేస్తున్న విద్యార్థులను అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** నాసా ప్రాజెక్ట్ చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్, భవానిపురం కి చెందిన 25 మంది విద్యార్థులు శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ ప్రాజెక్ట్ చేస్తున్న విద్యార్థులకు స్కూల్ అందించే నాసా ప్రాజెక్ట్ కిట్స్ ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. వారితో మాట్లాడి ఎలాంటి ప్రాజెక్టులు చేయబోతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ లో ఎంపికై అమెరికా లో ఏప్రిల్ లో జరిగే నాసా ఐ.ఎస్.డి.సి కాన్ఫరెన్స్ కి హాజరు కావాలని ఆశీస్సులు అందించారు. విద్యార్థులను టెక్నాలజీ రంగంపై ఆసక్తి కలిగించే ప్రోత్సహిస్తున్నందుకు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ ను, నాసా ప్రాజెక్ట్ ఇన్చార్జ్ ప్రణీతలను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సురేష్, డీన్ రంగరావు, ఎ.జి.ఎమ్ మురళీకృష్ణ, ఆర్.ఐ వినోద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సామాజికవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక వైసిపి కార్యాలయం వద్ద శుక్రవారం మాజీ శాసనసభ్యులు వైసిపి పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు (బాలు), వైఎస్ఆర్సిపి మండల బీసీ నాయకులు అవనిగడ్డ రంగనాథ్, పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్ (గోపి) తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో..



దళిత జాతి ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాలకు చేసి ఒకన సేవలు అమోఘమని ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయలో శుక్రవారం జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఏఎంసి చైర్మన్ కొల్లూరి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, విశ్వనాధపల్లి పాప, సీతామహాలక్ష్మి, బండే రాఘువ. అడపా శ్రీనివాసరావు, ముళ్ళపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు, మై లా హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు నాణ్యతగల సరుకులే అందిస్తున్నాం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** నవంబరు 27న జరిగిన గుడ్లవల్లేరు మండల సర్వసభ్య సమావేశంలో ఉలవలపూడి అంగన్వాడీ కేంద్రములో నాణ్యతలేని సరుకు ఇచ్చారంటూ సర్పంచ్ చేసిన ఆరోపణలపై నవంబరు 28 శుక్రవారం సి.డి.పి.ఓ. పద్మావతి, సూపర్వైజర్ నసీరున్నీసాలు విచారించగా ఉలవలపూడి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యత గల సరుకులే అందచేశారని లబ్దిదారులు తెలిపారని ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై కేంద్రానికి వచ్చిన సరుకులు నాణ్యత లేకపోతే అంగన్వాడీ కార్యకర్త అధికారులకు తెలుపవలసినదిగా ఆదేశిస్తూ, లబ్దిదారులకు నాణ్యతగల సరుకుల పంపిణీ చేసేవిధంగా కార్యకర్తకు సూచనలు అందించడమైనదని తెలిపారు.

## జూదరులు అరెస్ట్

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పి.నైనవరం గ్రామంలో పేకాడుతున్న వారిని శుక్రవారం టు టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తన సిబ్బందితో కలసి పి.నైనవరం గ్రామం శివారులో బహిరంగ ప్రదేశాలలో డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.78,000లను సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేశారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి సంఘటనలు మా దృష్టికి వస్తే నిందితులకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలతో రోడ్లపైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం సర్కిల్-3 కార్యాలయం పటమటలో సర్కిల్-3 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 24 కేసులపై విచారణ జరిపి వారికి రూ.7,200 లు జరిమానా విధించారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ 3 డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి

**రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్**





**విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** ఈ నెల 20 నుండి 28 వరకు గోవాలో నిర్వహించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం-2025 లో ప్రదర్శించిన రాష్ట్ర శకటం మొదటి బహుమతిని కైవసం చేసుకుందని రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 20 శకటాలు ఈ ప్రదర్శించడం జరిగిందన్నారు. ఉత్సవాలు ముగింపు రోజైన శుక్రవారం శకటాలకు ప్రదర్శనల ఆధారంగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారన్నారు. ఇందులో మొదటి బహుమతి పొందిన మన రాష్ట్ర శకటం ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ నుండి మొట్టమొదటిసారిగా భారతీయ సినిమా, పర్యాటక రంగం హృదయ స్పందన ఇతి వృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీ, నటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసినందుకు రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి లభించగా, రెండో బహుమతి కర్నాటకకు చెందిన హోంబుల్ మూవీ మేకర్స్‌కు, మూడవ బహుమతి గోవాకు చెందిన వేవ్స్ ఓటీటీ శకటాలకు లభించిందన్నారు. మన శకటంలో ముఖ్యంగా రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ ఆఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. రాష్ట్ర శకటం మొదటి బహుమతికి ఎంపిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్, సిబ్బంది, శకట రూపకర్త శిరీష్ అడ్వర్టైజ్ మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గురు బాబులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అభినందించారు.

# గంగినేనిపాలెం, దుగ్గిరాలపాడులో పంచాయతీ నిధులు దుర్వినియోగం

**పంచాయతీ రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్న అధికారులు**

**ఇరు పంచాయతీల సర్పంచులకు కార్యదర్శ కి షోకాజ్ నోటీసులు ఇచ్చిన అధికారులు**

**గంగినేని పాలెం సర్పంచ్ పిల్లి రామారావు, దుగ్గిరాలపాడు సర్పంచ్ జడ రాంబాబుకు చెక్ పవర్ రద్దు చేస్తూ అధికారుల ఉత్తర్వులు**




**మైలవరం, మేజర్ న్యూస్ :** నియోజవర్గంలోని జి కొండూరు మండలం దుగిరాలపాడు గ్రామం, గంగినేని పాలెంలో పంచాయతీ నిధులు భారీగా దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు అందడంతో జిల్లా పంచాయతీరాజ్ అధికారి పి.లావణ్య కుమారి ఇరు పంచాయతీల సర్పంచులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వారి వద్ద నుండి పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ జరుపగా దుగ్గిరాలపాడు పంచాయతీ సాధారణ నిధులు రూ.12,38,450లు దుర్వినియోగం అయ్యాయని 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12,28,597లు దుర్వినియోగం కాగా మొత్తం రూ.24,67,047లు దుర్వినియోగం అయ్యాయని జిల్లా పంచాయతీ అధికారి ధ్రువీకరించారు. సర్పంచి సర్పంచ్ జడ రాంబాబు చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు డిపి తెలిపారు. గంగినేనిపాలెం సాధారణ నిధులు రూ.16,61,480లు ధ్రువినియోగం కాగా 17వ ఆర్థిక సంఘం నిధులు రూ.37,50,388లు దుర్వినియోగం కాక మొత్తం కలిపి రూ.53,72,868లు నిధులు దుర్వినియోగం అయినట్లు వారు వెల్లడించారు ఇరువురి సర్పంచులు జడ రాంబాబు దుగ్గిరాలపాడు గ్రామపంచాయతీ, గంగినేని పాలెం గ్రామ సర్పంచ్ పిల్లి రామారావు చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇరు పంచాయతీల కార్యదర్శి రామకృష్ణను సస్పెండ్ చేసినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు వీరి వద్ద నుండి ఈ సొమ్మును రికవరీ చేసి ప్రభుత్వానికి అప్పగిస్తామని ఉన్నత అధికారులు వెల్లడించారు.

# నియోజకవర్గ స్థాయిలోనూ అర్జీల స్వీకరణ

**ప్రజలకు చేరువగా సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వ చొరవ : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు**





**విజయవాడ రూరల్ (నున్న), నవంబర్ 28, మేజర్ న్యూస్ :** ప్రజలకు చేరువగా సుపరిపాలన లక్ష్యంగా నియోజకవర్గ స్థాయిలోనూ ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక (పీజీఆర్ఎస్), ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు తెలిపారు. శుక్రవారం విజయవాడ రూరల్, నున్నలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించగా.. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు, కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 414 అర్జీలు వచ్చాయి. వీటిని నిర్దేశ గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గాల స్థాయిలోనూ పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమాలతో పాటు షెడ్యూల్ ప్రకారం నియోజకవర్గ స్థాయిలోనూ నిర్వహిస్తున్నామని వివరించారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నున్న గ్రామంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అర్జీలు సమర్పించిన వారికి సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ హుండీల లెక్కింపు



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి - పోలవరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 29వ తేదీ శనివారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.వి.ఎన్.వి ప్రసాదరావు తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు, ధర్మకర్తల సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ డివిజన్ తనిఖీ అధికారి పర్యవేక్షణలో ఉదయం 10:30 గంటల నుండి హుండీలను తెరచి లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తి గల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

## వరి కోతలను నిలుపుదల చేయండి



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో గల రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారిణి బి.శివ నాగరాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతు సేవా కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన సమయంలో అన్ని రకాల సేవలను సక్రమంగా అందించాలని ఈ సందర్భంగా ఆమె సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. రెండు రోజుల్లో తుఫాను ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో రైతులు వరి కోతలు నిలుపుదల చేయాలని సూచించారు. పూర్తి స్థాయిలో పక్వానికి వచ్చిన వరిని మాత్రమే కోయాలని లేకుంటే ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన రైతులకు తెలిపారు. రైతులు కూడా ఈ విషయాలను గమనించి తమకు సహకారం అందించాలని ఆమె కోరారు. పక్వానికి రాకుండా వరిని కోసినట్లయితే మిల్లర్లు ఆ ధాన్యం తీసుకునేందుకు నిరాకరిస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలేకి ఘననివాళి



**కొండపల్లి, మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో అక్కల గాంధీ ఆధ్వర్యంలో కొండపల్లి లో శుక్రవారంసమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు, సమసమాజ స్థాపన కోసం పోరాడిన యోధుడు దివంగత నేత మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహోన్నతుని సేవలను స్మరిస్తూ ఇవే మా ఘననివాళులు.ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్ర ప్రోగ్రాం కమిటీ మెంబెర్ ఎల్లంశెట్టి నాని, రాగాల నాని,అశోక్ బాబీ, తమ్మిశెట్టి రామాంజనేయులు,రమేష్,దేవల్ల దుర్గ, లక్ష్మణరావు, రంజిత్ పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999